ప్రజాశక్తి
శనివారం 5 ఆగస్టు 2023



అమృత భారత్ స్టేషన్‌గా విజయనగరం

రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు 6న శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయనగరంకోట

జిల్లా కేంద్రంలోని విజయనగరం రైల్వేస్టేషన్‌ను అమృత భారత్ స్టేషన్‌గా ఎంపికచేసి ప్రత్యేకంగా వసతులు అభివృద్ధి చేయనున్నట్టు తూర్పుకోస్తా రైల్వేలోని వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరబ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని 508 రైల్వేస్టేషన్‌లను అమృత భారత్ స్టేషన్‌లుగా ఎంపికచేసి ప్రయాణీకుల కోసం అత్యాధునిక వసతులను కల్పిస్తూ అభివద్ధి చేయనున్నారని వెల్లడించారు. దీనిలో భాగంగా విజయనగరం స్టేషన్‌ను కూడా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 6న ఉదయం 9 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోడి వర్చ్యువల్‌గా ఈ కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.

గ్రీన్ అంబాసిడర్ల కలెక్టరేట్ ముట్టడి

- పోలీసుల దౌర్జన్యం
- సిఐటియు నాయకుల బలవంతపు అరెస్టులు
- మధ్యాహ్నం వరకు కొనసాగిన ఆందోళన
- దిగొచ్చిన అధికారులు
- 15 తేదీలోగా వేతనాలు చెల్లిస్తామని కలెక్టర్ హామీ





కలెక్టరేట్ వద్ద బైఠాయించిన గ్రీన్ అంబాసిడర్లు, పంచాయతీ కార్మికులు; ఆందోళన చేస్తున్న వారిన వెనక్కి నెడుతున్న పోలీసులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

బకాయి వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పంచాయతీ కార్మికుల నియామకంలో టెండర్ విధానాన్ని రద్దు చేయాలని, తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యాన గ్రీన్ అంబాసిడర్ లు, పంచాయతీ కార్మికులు శుక్రవారం కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. కలెక్టరేట్ గేటు వద్ద బైటాయించి ఎవరినీ లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. 18 నెలలుగా వేతనాలు చెల్లించకపోతే ఎలా బతకాలను ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోకి వెళ్లి అధికారులకు తమ బాధను చెప్పుకునేందుకు కార్మికులు ప్రయత్నం చేయగా పోలీసులు విరుచుకుపడి సి ఐ టి యు నాయకులను అరెస్టులు చేసే ప్రయత్నం చేశారు. దీంతో కార్మికులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఇరు వర్గాలు మధ్య తోపులాటలు జరిగాయి. దీంతో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు బి.సూర్యనారాయణ, మద్దిల రమణను పోలీసులు బలవంతంగా ఈడ్చుకెల్లి పోలీసు వ్యానులో ఎక్కించి అరెస్టు చేశారు. దీంతో కార్మికులు పోలీసు వ్యానును అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వారిని పక్కకు నెట్టి సిఐటియు నాయకులను స్టేషన్ కు తరలించారు. దీంతో మరింత ఆగ్రహం వ్యక్తం చేసిన కార్మికులు సిఐటియు జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన కొనసాగించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ నాగలక్ష్మి పోలీసుల ద్వారా ధర్నా చేస్తున్న కార్మిక సంఘం నేతలను లోపలికి రావాలని కబురు పంపించారు. దీంతో ఆరుగురు సభ్యులతో వి.లక్ష్మి వెళ్లి కలెక్టర్‌కు సమస్యను వివరించారు. స్పందించిన కలెక్టర్ ఈనెల 15 తేదీ లోగా కార్మికులు వేతనాలు చెల్లిస్తామని, తొలగించిన కార్మికులందరినీ పనిలోకి తీసుకుంటా మని, పంచాయతీల్లో టెండర్ ద్వారా కార్మికులను తీసుకునే విధానాన్ని రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు.



సిఐటియు నాయకులు మద్దిల రమణను అరెస్టు చేస్తున్న పోలీసులు

అంతకు ముందు కలెక్టరేట్ ముట్టడిని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి, ఉపాధ్యక్షులు బి.సూర్య నారాయణ, గ్రీన్ అంబాసిడర్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడారు. రాష్ట్రంలో పోరాడి సాధించుకున్న జీవోలను అమలు చేయాలని హైకోర్టు తీర్పునిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, ప్రతి కార్మికుడికి పదివేల రూపాయలు వేతన ఇవ్వాలని డిమాండ్ చేశారు. 6 నెలల నుంచి 18నెలల వరకు ఉన్న బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని, 2015లో హైకోర్టు ఇచ్చిన తీర్పురాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు టెండర్ తో సంబంధం లేకుండా కార్మికులను కొనసాగించాలని కోరారు. ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించకుండా నెలల తరబడి వెట్టి చాకిరీ చేయించుకుటోందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లోను పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మాత్రమే రూ.18వేలు వేతనం అనడం ఎంతవరకు సబబు అన్నారు. పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులదరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి విధుల్లో కొనసాగించాలని, కనీస వేతనం 26వేలకు తగ్గకుండా ప్రభుత్వం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు దండి శ్రీనివాస్, సిఐటియు నాయకులు బి.శ్రీను. పారిశుధ్య కార్మికుల సంఘం నాయకులు బోని రామారావు, తోటయ్య, కామేష్ ,సిహెచ్ అప్పారావు జిల్లా నుంచి తరలి వచ్చిన కార్మికులు పాల్గొన్నారు.



ఆర్థిక కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు బుగ్గనరాజేంద్రనాథ్, బొత్ససత్యనారాయణ

రూ.200 కోట్లతో సబ్ ట్రెజరీ భవనాల నిర్మాణం

- ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- ఆర్థిక కార్యాలయాల సముదాయం ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం ప్రతినిధి

రాష్ట్రంలో రూ.200 కోట్లతో 50 సబ్ ట్రెజరీ భవనాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. రాష్ట్ర ఆర్థికశాఖ నిధులు రూ.14.30 కోట్లతో జిల్లాలోని ఆర్థిక శాఖకు అనుబంధంగా వుండే పలు కార్యాలయాలకు వసతి కల్పించే నిమిత్తం కలెక్టర్ కార్యాలయ సమీపంలో నిర్మించిన సమగ్ర జిల్లా ఆర్థిక కార్యాలయాల సముదాయాన్ని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ కేంద్ర మంత్రులు విజయనగరం కలెక్టర్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరినట్లు మంత్రి బొత్స ప్రస్తావించారని, దీన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటా మన్నారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరిందని తమ దృష్టికి తీసుకువచ్చారని, దీని పరిస్థితిపై ఒక నివేదిక తెప్పించి తగు నిర్ణయం తీసుకుంటా మన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కోరిన మేరకు పూల్‌బాగ్ రోడ్డుకు త్వరలోనే రూ.3 కోట్లు మంజూరు చేసేవిధంగా చర్యలు చేపడతా మన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలోని ఇతర ప్రభుత్వ కార్యాలయాల కంటే విభిన్నంగా ఆధునిక వసతులతో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఈ భవనాన్ని నిర్మించారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ భవనం 1983 ప్రాంతంలో నిర్మించారని, ప్రస్తుతం శిథిలావస్థకు చేరే పరిస్థితుల్లో వుందని, కొత్త భవన నిర్మాణం చేపట్టాలని లేదంటే తాత్కాలికంగా మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ నగరాన్ని గత నాలుగేళ్లలో సుందరీకరణ చేసేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నామని, వాటి వల్ల సత్ఫలితాలు వస్తున్నా యన్నారు. కార్యక్రమంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్‌సింగ్ రావత్, ఖజానా శాఖ సంచాలకులు ఎస్.మోహనరావు, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కంబాల జోగులు, జిల్లా ఖజానా అధికారి కెఎన్ కుమార్, సిపిఒ పి.బాలాజీ, జిల్లా ఆడిట్ అధికారి అరుణకుమారి, పేఅండ్ అకౌంట్స్ అధికారి ఎం.రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

త్వరలో సర్వజన ఆసుపత్రిలో కేంటీన్లు

వైద్య పరికరాల పంపిణీలో జెడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి-విజయనగరం

పేదలందరికీ అత్యంత మెరుగైన రీతిలో వైద్య సేవలందిస్తున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వీలైనంత త్వరలోనే స్థానిక నిధుల సహాయంతో క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎప్పటి నుంచో వైద్యులు, రోగులు దీనిపై విజ్ఞప్తులు చేస్తున్నారని, అతి త్వరలోనే అన్ని రకాల వసతులతో కూడిన క్యాంటీన్లను నిర్మించేందుకు అనువైన స్థలం గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. దివీస్ ల్యాబ్ సిఎస్ఆర్ నిధులు రూ.5 లక్షలు వెచ్చించి సమకూర్చిన వైద్య పరికరాలను రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులతో కలిసి జెడ్‌పి చైర్మన్ చేతుల మీదుగా శుక్రవారం ఆసుపత్రి యాజమన్యానికి అప్పగించారు. ఈ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్య సేవలు చాలా వరకు మెరుగుపడ్డాయని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సేవలందించాలని చెప్పారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ గౌరీశంకర్, డిఎంహెచ్ఒ డాక్టర్ భాస్కరరావు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, ఘోష ఆసుపత్రి సూపరింటెండెంటు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

నాటిన ప్రతిమొక్కనూ సంరక్షించాలి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నాటిన ప్రతి మొక్క సంరక్షించడమే లక్ష్యం కావాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. 28వ డివిజన్ పిఎస్ఆర్ కాలనీలో ఉన్న పార్కులో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలోకోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు మీడియాతో మాట్లాడుతూ నగరంలో పార్కులను అభివద్ధి చేస్తూ, కమిటీలను ఏర్పాటు చేసి నిర్వహణ బాధ్యతను అప్పగిస్తున్నట్లు చెప్పారు. నగరంలో ఉన్న పార్కులు, వివిధ ప్రాంతాలలో 70 లక్షల రూపాయలు వెచ్చించి మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా పిఎస్ఆర్ కాలనీలో ఉన్న పార్కులో 400 మొక్కలను నాటినట్లు తెలిపారు. నాటిన మొక్కల సంరక్షణా బాధ్యతను ఆ పరిధిలో ఉన్న సచివాలయ ఉద్యోగులకు అప్పగించామన్నారు. ఇఇ కె.శ్రీనివాసరావు, పి ఎస్ ఆర్ కాలనీ అధ్యక్షుడు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.





బహిరంగ సభలో అభివాదం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాల నాయకులు; సభకు హాజరైన విద్యార్థులు

కదంతొక్కిన విద్యార్థులు

- బొబ్బిలిలో భారీ ర్యాలీ
- సైకిల్‌యాత్రకు ఘన స్వాగతం
- విద్యార్థుల భవిష్యత్తు కోసం యాత్ర
- బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-బొబ్బిలి

జిల్లాలో విద్యారంగ అభివృద్ధి కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్‌యాత్ర ఐదో రోజు శుక్రవారం బొబ్బిలి నుంచి సాగింది. ఈ సందర్భంగా సైకిల్‌యాత్ర చేపట్టిన నాయకులకు విద్యార్థులు భారీ స్థాయిలో స్వాగతం పలికారు. వేలాది మంది విద్యార్థులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి శ్రీవేణుగోపాలస్వామి ఆలయం జంక్షన్ వరకు భారీ ర్యాలీ చేసి నిర్వహించారు. అనంతరం అక్కడ జరిగిన బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఓట్లు కోసం, సీట్లు కోసం యాత్రలు చేస్తే ఎస్ఎఫ్ఐ విద్యార్థుల భవితవ్యం కోసం సంగ్రామ సైకిల్‌యాత్ర చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నాశనం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. నూతన విద్యా విధానంతో ప్రభుత్వ విద్యకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డికి బటన్ నొక్కడంపై ఉన్న శ్రద్ధ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో లేదన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్‌ఛార్జీలు పెంచకపోవడంతో చాలీచాలని భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీపై ప్రేమతో సీఎం జగన్ నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. దీంతో పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు పావని మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. బిజెపి విధానాలకు పరోక్షంగా మద్దతు ఇస్తున్న వైసిపి ప్రభుత్వం విద్యారంగాన్ని నాశనం చేస్తుందని విమర్శించారు. సైకిల్‌యాత్రకు మద్దతు తెలుపుతూ యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరం చేసేందుకు జీవో 77ను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఉన్నత చదువు చదివే విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించి పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే రానున్న ఎన్నికల్లో వైసిపిని విద్యార్థులు ఇంటికి పంపిస్తారని హెచ్చరించారు.

సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే సంగ్రామ యాత్ర సమర యాత్రగా మారుతుందని హెచ్చరించారు. బొబ్బిలిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేష్, రాము, హర్ష , పూర్వ నాయకులు సురేష్ పాల్గొన్నారు. సైకిల్‌యాత్రకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం మద్దతు తెలిపారు. అనంతరం సైకిల్‌యాత్ర బాడంగి, తెర్లాం మీదుగా రాజాం చేరుకుంది.

అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితా : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం

ఎటువంటి తప్పులు లేకుండా, అత్యంత ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. జాబితాలో తప్పులు దొర్లితే దానికి ఎఇఆర్‌ఒలు, ఇఆర్‌ఒలు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా సవరణ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధుల విషయంలో నిర్లిప్తత, నిర్లక్ష్యం పనికిరాదని, నిర్ణీత కాలవ్యవధిలోగా పకడ్బందీగా విధులను నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో సొంత నిర్ణయాలు పనికిరావని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, పూర్తి ఆధారాలతో, దరఖాస్తు చేసిన తరువాత మాత్రమే చేర్పులు, తొలగింపులు, మార్పులు ఉండాలని చెప్పారు. తొలగించిన ప్రతీ ఓటుకు, దానికి సంబంధించిన దరఖాస్తు ఖచ్చితంగా తమవద్ద ఉండాలని స్పష్టం చేశారు. ప్రతీ దరఖాస్తును భద్రపరచాల్సి ఉంటుందని అన్నారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఓటుహక్కును కల్పించే బాధ్యత మనపై ఉందన్నారు. స్థిర నివాసం లేనివారు, హిజ్రాలు, సెక్స్ వర్కర్లు, పివిటిజిలను గుర్తించి, వారికి కూడా ఓటుహక్కు కల్పించాలని సూచించారు. సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని, ప్రతీఇంటికీ వెళ్లి వివరాలను సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు.

రీసర్వే వేగవంతం చేయాలి

జిల్లాలో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. వివరాలను నమోదు చేసే ప్రక్రియలో, తాశిల్దార్ లాగిన్‌లో దీర్ఘకాలం పెండింగ్ ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. సుమారు 450 గ్రామాల్లో రేపటినుంచి సర్వే రాళ్లను పాతే పనులను ప్రారంభించి, 40 రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. సెలవు రోజుల్లో కూడా పనిచేస్తే తప్ప, ఈ పనులు సకాలంలో పూర్తి కావని జెసి స్పష్టం చేశారు. సమావేశంలో డిఆర్ఒ ఎం.గణపతిరావు, ఇఆర్‌ఒలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

ఎఆర్‌టి మందులు క్రమం తప్పకుండా వాడాలి

విజయనగరం కోట : హెచ్ఐవి,ఎయిడ్స్ రోగులు ఎఆర్‌టి మందులు క్రమం తప్పకుండా వాడేలా కౌన్సిలర్లు చూసుకోవాలని అదనపుజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.సూర్యనారాయణ సూచించారు. శుక్రవారం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక యూత్ హాస్టల్‌లో సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి తగ్గుముఖం పట్టిందన్నారు. ఇప్పటికే వ్యాధి బారినపడిన వారు రెగ్యులర్‌గా మందులు వాడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ పి.బాలాజీ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పార్టీ బలాన్ని పెంచుకోవాలి

ప్రజాశక్తి-విజయగనరం కోట

పార్టీ బలాన్ని మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు అన్నారు. శుక్రవారం విజయనగరం నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్‌పార్టీ స్థాపించిన నుంచి ఇప్పటివరకు రెండుసార్లే నియోజకవర్గంలో పార్టీ దెబ్బతిందని, మిగతా అన్నిసార్లు ఆదరించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు,పట్టణ అధ్యక్షులు లక్ష్మీ వరప్రసాద్, కార్యాలయ కార్యదర్శి వర్మ రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడండి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

వసతి గృహాల నిర్వహణపై వార్డెన్లు రాజీ పడొద్దని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి యశోధనరావు సూచించారు. శుక్రవారం వసతి గృహ సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాఉడతూ హాస్టల్ నిర్వహణ, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భోజనం, తాగునీరు వంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. సమావేశంలో అర్బన్, విజయనగరం రాజులమ్మ, సహాయ వె.త. సంక్షేమ అధికారి, బొబ్బిలి , ఎ.శ్యామలాకుమారి , సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు దాడికి ఖండన

పుంగనూరులో చంద్రబాబుపై జరిగిన ఘటనను టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున కండించారు. ఈ ఘటన జగన్ మోహన్ రెడ్డి ఓటమికి పునాదని, ప్రాజెక్టులను పూర్తి చేయని చేతకాని తనాన్ని ప్రశ్నిస్తే రాళ్ల దాడి చేస్తారా.? అని మండిపడ్డారు . అధికారం అండ, పోలీసుల సహకారంతో ఏది చేసినా చెల్లుతుంది అనుకుంటే అది పెద్ది రెడ్డి మూర్ఖత్వమే అవుతుందని అన్నారు.

అప్రెంటీస్ మేళాకు 70 మంది హాజరు

ప్రజాశక్తి- విజయనగరం కోట

మేలో సెర్వో డ్రైవ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అప్రెంటిస్ మేళాను 70 మంది ఐటిఐ విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నట్లు విజయనగరం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ టివి గిరి తెలిపారు. శుక్రవారం స్థానిక ఐటి కళాశాలలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐలో హైదరాబాద్‌కు చెందిన మేధో సర్వో డ్రైవ్ ప్రైవేట్ లిమిటెడ్ అప్రెంటిస్ మేళా నిర్వహించిందని తెలిపారు. సంస్థ హెచ్ఆర్ రంగారావు హాజరయ్యారని తెలిపారు.

సీతంలో న్యాయ అవగాహన సదస్సు

ప్రజాశక్తి-విజయనగరం లీగల్

స్థానిక సీతం ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ న్యాయ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌సిసి ఆధ్వర్యాన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్‌జడ్జి కె. నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. చట్టాలపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. పలు న్యాయ సంబందిత అంశాలను ఉదాహరణలతో వివరించారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లిక నేర ప్రవృత్తి గురించి వివరించారు. న్యాయవాదులు జి.సత్యం, పైల రమేష్‌కుమార్ మాట్లాడుతూ ర్యాగింగ్ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు.

ఉపాధ్యాయుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

డిఇఒ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

జూన్‌లో బదిలీలు, ఉద్యోగోన్నతులు పొందిన ఉపాధ్యాయు లకు, హెచ్ఎంలకు రెండు నెలల పెండింగ్‌జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం డిఇఒ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు ధర్నా చేశారు. ఈసందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్ర పట్నాయక్, రాష్ట్ర నాయకులు డి.రాము, కె శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు నెలలుగా జీతాలు లేక ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బదిలీల ద్వారా ఉత్పన్నమయ్యే జీతాల సమస్య తెలిసికూడా అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం ఉపాధ్యాయులను అనేక ఇక్కట్లకు గురిచేసిందన్నారు. తక్షణమే బదిలీ ఉపాధ్యాయులు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఇఒకు వినతి అందజేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు సత్య శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు పి.త్రినాధ్, కె.ప్రసాదరావు, పి.వాసుదేవరావు, తిరుపతి నాయుడు, జి. రాజారావు, ఎ. శంకర రావు, ట్రైబల్ వెల్ఫేర్ కన్వీనర్ కృపానంద్, సిపిఎస్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ పి.రాంప్రసాద్ పాల్గొన్నారు.

బొబ్బిలి : స్థానిక ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యాన జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయగౌరి మాట్లాడారు. విద్యా శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. కేడర్ స్ట్రెంత్ ఇంతవరకు తేల్చలేదని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.సాంకేతికతను వినియోగించిన అధికారులు ఒక్క రోజు లో



డిఇఒ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

రిపోర్ట్ లు తెప్పించుకోగలరని, కానీ కావాలనే ఉపాధ్యాయుల పైక క్ష సాధింపు ధోరణిలో వ్యవహరిస్తున్నారనిమ అన్నారు. బ్యాంకులో అప్పులు, వైద్యం,విద్యా అవసరాలకు ఇబ్బందులు పడుతున్నారని, విజ్ఞాపన పత్రాలు ఇచ్చిన ఇంతవరకు జీతాలు చెల్లించలేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రసన్నకుమార్, కేశవరావు, స్వామి నాయుడు, శ్రీనివాస్, సత్యన్నారాయణ, రమేష్, సుధాకర్, శంకరరావు,అనంతరావు, కృష్ణదాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ ఆధ్వర్యాన నేడు నిరసన ప్రదర్శనలు

పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం సాయంత్రం 4 గంటలకు జిల్లా లో అన్ని తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు చేస్తామని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు షేక్ బఖారిబాబు, పి.శ్రీనివాస్ వై.అప్పారావు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశం లో ఆయన మాట్లాడారు.

రేపు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

భవన నిర్మాణ కార్మిక సంఘం విజయనగరం మండల మహాసభ ఆదివారం జరుగుతుందని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు రెడ్డి శంకరరావు తెలిపారు. మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం జొన్నగుడ్డి, శాంతినగర్ లో ప్రచారం నిర్వహించి, మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో పెయింటింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కంది త్రినాథ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని 46, 47 డివిజన్ల పరిధిలో సుమారు రూ.35 లక్షల వ్యయంతో సిసి రహదారులు, కాలువలు తదితర అభివద్ధి పనులకు ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపన చేశారు. అనంతరం 46వ డివిజన్ కార్పొరేటర్ బి. గోవిందమ్మతో కలిసి మీడియాతో మేయర్ విజయలక్ష్మి మాట్లాడారు. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. కార్పొరేటర్ పి.పైడిరాజు పాల్గొన్నారు.

శివ్వాంలో ఏనుగుల హల్‌చల్

ప్రజాశక్తి - వంగర

మండలంలోని శివ్వాం ఎస్‌సి కాలనీలోకి శుక్రవారం మధ్యాహ్నం ఏనుగుల గుంపు ఒక్కసారిగా ప్రవేశించి హల్ చల్ చేయడంతో అక్కడ ప్రజలు బెంబేలెత్తిపోయారు. గురువారం సాయంత్రం నాగావళి నది దాటి మన్యం జిల్లా వీరఘట్టం మండలం వైపు వెళ్లిపోయిన ఏనుగులు అర్ధరాత్రి వేళ మళ్లీ తిరిగివచ్చి శివ్వాం ఎస్‌సి కాలనీ సమీపంలోకి చేరుకోవడంతో ప్రజలంతా పరుగులు తీసి భయాందోళనలకు గురయ్యారు. ఆ సమయంలో గొబివాడ సూర్యనారాయణకు చెందిన ఇంటి తలుపులను ఏనుగులు విరగ్గొట్టడంతో పెద్ద ఎత్తున గ్రామస్తులు కేకలు వేస్తూ బయటకు పరుగులు పెట్టారు. అడవుల్లో ఉండవలసిన ఏనుగులు ఇలా గ్రామాల్లో ప్రవేశించి ఇళ్లపై దాడి చేయడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు ఏనుగులను అటవీ ప్రాంతం వైపు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని, ఏనుగులు వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


వీధిలోకి వచ్చి హల్‌చల్ చేస్తున్న ఏనుగులు

రైతుల కోసమే సంక్షేమ పథకాలు

వేపాడ: రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తోందని, ఆర్‌బికె సిబ్బంది ఆ పథకాలన్నింటిపై రైతులకు అవగాహన కల్పించాలని చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు కోరారు. శుక్రవారం నీలకంఠరాజపురం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 75శాతం రాయితీపై టిఎమ్‌ఆర్ పశుదానా, పశుగ్రాస విత్తనాలు అందిస్తుందన్నారు. పశువులకు లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేస్తున్నారన్నారు. రైతులకు సంబంధించిన ఎరువులను పంపిణీ చేశామని, త్వరలో ఈ క్రాప్ నమోదు చేస్తున్నామని అగ్రికల్చరల్ అసిస్టెంట్ ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌బికె ఇంచార్జ్ బోజంకి సింహాద్రప్పుడు, ఐసిఆర్‌పిజి రామస్వామి నాయుడు, వేచలపు రమణమూర్తి, వ్యవసాయ సలహా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు ప్రారంభం

వేపాడ: మండలంలోని కరకవలసలో నూతనంగా రూ.6లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎంపిపి దొగ్గ సత్యవంతుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, జెసిఎస్ కన్వీనర్ భోజంకి శ్రీను, కరకవలస మాజీ సర్పంచ్ దుల్ల అప్పన్న, సోంపురం ఎంపిటిసి ఆకుల సత్తిబాబు, చామలపల్లి సర్పంచ్ కోలా సతీష్, అరిగిపాలెం మాజీ సర్పంచ్ దుల్ల వెంకట్రావు, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెరగాలి

గంట్యాడ: ప్రతి పిల్లవాడు నాయకుడిగా తయారవ్వాలని బాలలలో నాయకత్వ లక్షణాలు పెరగడానికి సృజనాత్మక విషయాలను వెలికి తీయడానికి బాలల హక్కులు ఉపయోగపడతాయని చిల్డ్రన్స్ పార్లమెంట్ అంతర్జాతీయ నిపుణుడు ఏడ్వాన్ ఎంజాన్ అన్నారు. రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని శుక్రవారం జరిగిన కల్పనా చావ్లా మానవ హక్కుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారానికి ఒకసారి చిల్డ్రన్స్ పార్లమెంటును నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారా సంస్థ కోఆర్డినేటర్ కాళీబాబు, చైల్డ్ రైట్స్ ఫారం జిల్లా చైర్మన్ పి చిట్టిబాబు, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు సుజాత, డిడబ్ల్యూఎఫ్ వరప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

సచివాలయ సందర్శన

డెంకాడ: మండల కేంద్రంలోని డెంకాడ సచివాలయాన్ని ఎంపిడిఒ డిడి స్వరూపారాణి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరవ్వాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్యం, వీధి లైట్లుపై దృష్టి పెట్టి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలన్నారు. ఆధార్ సర్వీస్ సెంటర్ ద్వారా సకాలంలో సేవలందించాలని ఆడుదాం ఆంధ్రాపై దృష్టి పెట్టి క్రీడాకారులను గుర్తించి వారి పేర్లను నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కార్యదర్శి వాసు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బొబ్బిలి: పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 7,8,15,18,19 వార్డులలో రూ.22లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు, కల్వర్టులు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలో మౌలిక సౌకర్యాలు కల్పనకు పని చేయాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, వైస్ చైర్మన్ జి.రమాదేవి, కౌన్సిలర్లు బి.రమణమ్మ, డి.సునీత, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, డిఇ రవికుమార్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా రూ.10వేలు అందజేత

కొత్తవలస: కొత్తవలసకు చెందిన పిల్లా అలేఖ్యకి వైఎస్ఆర్ బీమా తక్షణ సహాయం కింద మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి శుక్రవారం వైఎస్ఆర్ బీమా చెక్కు రూ. 10వేలను అందజేశారు. అలేఖ్య భర్త పిల్ల రాజేష్ ఇటీవల మృతి చెందడంతో ఈ బీమా సొమ్మును ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లెంక భాస్కరరావు, మేజర్ పంచాయతీ వార్డు మెంబర్లు పూసర్ల రఘు, కారుమూరి కృష్ణ, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మింపేట కేసు 11కి వాయిదా

వంగర: మండలంలోని లక్ష్మింపేట ఘటన కేసు ఆగస్టు 11కు వాయిదా పడింది. శ్రీకాకుళం కోర్టు జడ్జి లక్ష్మిం పేట ప్రత్యేక కోర్టులో శుక్రవారం విచారణ చేపట్టారు. మొత్తం 80 మంది నిందితులకు గాను, ఇందులో 12 మంది మృతి చెందగా 65 మంది హాజరయ్యారు. ముగ్గురు గైర్హాజరయ్యారు.

నష్టపరిహారమిచ్చి ఉపాధి కల్పించాలి

మెరక ముడిదాం: భూములు నష్ట పోయిన వారికి తప్పనిసరిగా నష్ట పరిహారం ఇచ్చి ఉపాధి కల్పించాలని మాజీ జెడ్‌పిటిసి కోట్ల విశ్వేశ్వరరావు కోరారు. మండలంలోని చెల్లాపురం పంచాయతీలోని పెద రవ్వాం సర్వే నెంబర్ 79లో 14 హెక్టార్లలో సాలీనా కలర్ గ్రానైట్ తవ్వకానికి మెస్సర్స్ బాలాజీ మెటలిక్స్ కంపెనీ యాజమాన్యం శుక్రవారం ప్రజాభిప్రాయం సేకరణ చేపట్టింది. ఈ సందర్భంగా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు తప్పనిసరిగా నష్ట పరిహారం కల్పించాలన్నారు. గ్రామ సర్పంచ్ రెడ్డి వరం మాట్లాడుతూ కంపెనీలో ఉద్యోగాలను స్థానికులైన కిలారిపేట, పెదరవ్వాం గ్రామస్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామాభివృద్ధికి, తాగునీటికి అన్ని విధాలా యాజమాన్యం సహకరించాలని కోరారు. యాజమాన్యం ప్రతినిధి మాట్లాడుతూ పర్యావరణానికి రూ.5.6లక్షలు, తాగునీటికి రూ.3.5లక్షలు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో డిఆర్ఒ గణపతిరావు, పర్యావరణ ఇఇ, తహశీల్దార్ విజయ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

నేషనల్ రూర్బన్ మిషన్ పనుల పరిశీలన

గరివిడి: నేషనల్ రూర్బన్ మిషన్‌లో భాగంగా మండలంలో చేపట్టిన పనులను జిల్లా పరిషత్ సిఇఒ రాజ్ కుమార్ పరిశీలించారు. శుక్రవారం మండలంలో పర్యటించిన ఆయన తాటిగూడ, కె. పాలవలస, చంద్రపురం గ్రామాల్లో జరుగుతున్న పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. నిర్ణీత సమయంలోగా పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట పంచాయతీ రాజ్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కౌన్సిలర్ భర్తపై చర్యలు తీసుకోవాలి

బొబ్బిలి: మహిళా వాలంటీర్ గొల్లపల్లి విజయలక్ష్మిను వేధించిన వైసిపి కౌన్సిలర్ చోడిగంజి అనసూయమ్మ భర్త రాజగోపాల్ పై చర్యలు తీసుకోవాలని జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరి డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన విజయలక్ష్మిను ఆమె ఇంటి వద్ద జనసేన నాయకులు శుక్రవారం పరామర్శించారు.

గంజాయి కేసులో ఇద్దరికి జైలుశిక్ష

బొబ్బిలి: గంజాయి కేసులో ఇద్దరికీ జైలు శిక్ష విధిస్తూ విజయనగరం ఫస్ట్ ఎడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జి.రజిని తీర్పు ఇచ్చినట్లు పట్టణ సిఐ ఎం.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన బూర్లి గోవింద్, పొట్టేలు రమణ షాపులో గంజాయి అమ్ముతూ 2017లో పోలీసులకు పట్టుబడడంతో వారిద్దరికీ ఐదేళ్లు జైలుశిక్ష, ఒకొక్కరికి రూ.10వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారని చెప్పారు.

కలెక్టర్‌కు ఎంపిడిఒ తప్పుడు నివేదిక

- పనులు చేయకుండానే చేసినట్లు రిపోర్టు
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు
- కలెక్టర్‌ను కలవనున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి- వేపాడ


వేపాడ పంచాయతీ పరిధిలోని బక్కునాయుడుపేట వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహం చుట్టూ తుప్పలు, డొంకలు, పిచ్చి మొక్కలు వేపుగా పెరిగి ఉన్నాయి. వీటిని వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ గతంలో ఆదేశాలు జారీ చేశారు. దీంతో జెడిపి సిఇఒ, స్థానిక ఎంపిడిఒ పట్నాయక్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఆదివారం కేవలం పది మంది కూలీలను పెట్టి ఒక గంట సేపు తూతూ మంత్రంగా పనులు చేయించి చేతులు దులుపుకున్నారు. వాస్తవానికి ఈ వసతి గృహం సుమారు పదెకరాల్లో ఉంది. ఇందులో ఐదెకరాల్లో మైదానం ఉంది. ఈ మైదానం చుట్టూ పిచ్చి మొక్కలు, డొంకలు, తుప్పలు వేపుగా పెరిగి భయంకరంగా ఉంది. వీటి వల్ల పాములు, విష కీటకాలు వసతి గృహంలోకి వచ్చేస్తున్నాయని బాలికలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగిస్తే తప్ప తామంతా ఈ వసతి గృహంలో ఉండలేమని చెబుతున్నారు. ఇదే విషయంపై ఎన్నోసార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. జూలై 17 గ్రీవెన్సులో కూడా ఈ విషయంపై సామాజిక వేత్త అప్పారావు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఆమె పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆదేశాలను సీరియస్‌గా తీసుకోని ఎంపిడిఒ కేవలం ఒక గంట సేపు మాత్రమే తూతూ మంత్రంగా పనులు చేయించి పూర్తిగా డొంకలను, తుప్పలను తొలగించినట్లు తప్పుడు నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించారు. ఎంఇఒను కూడా క్షేత్ర స్థాయికి పంపించి డొంకలను తొలగించామని నివేదికలో పేర్కొన్నారు. దీంతో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి హర్ష, సామాజిక వేత్త రిక్కి అప్పారావు మరోసారి వసతి గృహాన్ని శుక్రవారం సందర్శించి పిచ్చిమొక్కలను తొలగించని విషయాన్ని గుర్తించారు. ఎటువంటి పనులూ చేయకుండా తప్పుడు ధ్రువీకరణ పత్రం ఎలా ఇస్తారని ఈ విషయంపై సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి మరోసారి ఫిర్యాదు చేస్తామని వారు స్పష్టం చేశారు.

రూ.6.80లక్షలు ప్రతిపాదనలు

వాస్తవానికి ఐదెకరాల మైదానంలో వేపుగా పెరిగిపోయిన డొంకలను, రాళ్లను తొలగించడానికి రూ.6.80లక్షలు అవసరమని అప్పటి డిఇఒ ప్రతిపాదనలు పంపించారు. కానీ నిధులు మంజూరు కాలేదు. దీంతో చేసేదేమీ లేక ప్రస్తుతం ఎంపిడిఒ పట్నాయక్ తూతూ మంత్రంగా ఒక మూలన పది మందితో పనులు చేయించి పూర్తిగా చేయించినట్లు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించారు. పనులు పూర్తిగా చేయడం చేయకుండా కలెక్టర్‌కు నివేదిక పంపించడంపై విద్యార్థులతో పాటు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు తప్పు బడుతున్నారు.

మీ పిల్లలైతే ఇలాగే చేస్తారా?

ఈ వసతి గృహంలో చదువుకుంటున్న వారంతా ఎస్‌సి, ఎస్‌టి, బిసి కులాలకు చెందిన వారు కావడంతో జిల్లా యంత్రాంగం చిన్న చూపు చూస్తుందని, మీ పిల్లలు ఈ వసతి గృహంలో ఉంటే ఇలానే చూస్తారా అని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. వసతి గృహం చుట్టూ డొంకలు ఉండటంతో విష సర్పాలు తిరుగుతున్నాయని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నామని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిటికీలు కూడా సక్రమంగా లేకపోవడంతో చాలా సార్లు పాములు లోపలికి వచ్చేసాయని ఎవరినైనా కాటేస్తే దానికి ఎవరు సమాధానం చెబుతారని మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే నిధులు మంజూరు చేసి వసతి గృహం చుట్టూ ఉన్న డొంకలు, తుప్పలను తొలగించాలని విద్యార్థినులు కోరుతున్నారు.


2023/సి, తేది:24.07.2023.
శ్రీ బి.ఎస్.కె.ఎస్.పట్నాయక్, B.Com.,B.Ed.,MBA.,
మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండల ప్రజా పరిషత్, వేపాడ.
వరకు
శ్రీ ముఖ్య కార్యనిర్వహణాధికారి,
జిల్లా ప్రజా పరిషత్,
విజయనగరము.
అయ్యా,
విషయము:- స్పందన – మండల ప్రజా పరిషత్, వేపాడ – శ్రీ రిక్కి అప్పారావు, సింగరాయి గ్రామం, వేపాడ మండలం వారు తేది: 17.07.2023 న శ్రీ జిల్లా కలెక్టరు, విజయనగరం వారికి పెట్టుకున్న దరఖాస్తుపై విచారణ చేసి – తీసుకున్న చర్యలు వివరణ సమర్పించుట గూర్చి.
సూచన :- 1. శ్రీ ముఖ్య కార్యనిర్వహణాధికారి, జి.ప్ర.ప., విజయనగరం వారి మెమో రేఖా నెం.310/2022/టి2, తేది:18.07.2023.
2. శ్రీ మండల విద్యాశాఖాధికారి, వేపాడ వారి నివేదిక తేది: 24.07.2023.
***
...
10.60 ఎకరాలు, ... స్థలములో దట్టమైన పొదలు నిండి ఉన్నవి. సదరు పొదలను APO, MGNREGS, వేపాడ వారు తేది: 23.07.2023 న 10 మంది వేతనదారులతో ముళ్ల పొదలు, తుప్పలు తొలగించినారని నివేదికను మరియు సంబంధిత ఫోటోలను ఇచ్చియున్నారు.
సదరు డా॥ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలిక వసతి గృహములో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించిన నివేదికను సంబంధిత ఫోటోలను ఇందుతో జతచేసి తదుపరి చర్యలు నిమిత్తము తమకు సమర్పించుకొనుచున్నాము.
తమ విశ్వసనీయ,
మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండల ప్రజా పరిషత్, వేపాడ.
జత: MEO వారి నివేదిక కాపీ, ఫోటోలు.

కలెక్టర్‌కు ఎంపిడిఒ రాసిన నివేదిక ఇదే..

ఎవరు బాధ్యత వహిస్తారు?

ఇప్పటికే పలుమార్లు ఈ విషయంపై విద్యార్థినులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఏదైనా జరిగిన తరువాత హడావుడి చేసే యంత్రాంగా ఏదీ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో ఎందుకు విఫలమవుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. అనుకోకుండా ఏదైనా జరిగితే దానికి ఎంపిడిఒ, జిల్లా యంత్రాంగం బాధ్యత వహిస్తారా అని ప్రశ్నిస్తున్నారు.

తూతూ మంత్రంగా తొలగించారు

ఆదివారం సెలవు రోజు ఎవరూ లేని సమయంలో కొంత మంది వచ్చి తూతూ మంత్రంగా డొంకలను తొలగించారు. అంతే తప్ప పూర్తిస్థాయిలో డొంకలు, తుప్పలను తొలగించలేదు. దీంతో నిత్యం పాములు సంచరిస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నాం.

- ఫ్లోరెన్స్, ప్రిన్సిపల్, బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం.


తుప్పలు, డొంకల మధ్య ఉన్న వసతి గృహం

తొలగింపు విషయం నాకు తెలియదు

ఎంపిడిఒ ఆదేశాల మేరకు వసతి గృహాన్ని పరిశీలించాను. వసతి గృహం ఆవరణంతా దట్టమైన ముళ్ల పొదలు, డొంకలు, బండరాళ్లతో భయంకరంగా ఉన్న మాట వాస్తవమే. డొంకలు, బండ రాళ్లు తొలగించిన విషయం మాత్రం నాకు తెలియదు.

పి. బాలభాస్కరరావు, ఎంఇఒ, వేపాడ

నిధులు లేవు



వసతి గృహంలో డొంకలు, బండరాళ్లు, ముళ్లపొదలను తొలగించడానికి మా వద్ద ఎటువంటి నిధులూ లేవు. ప్రత్యేకించి నిధులు వస్తే తప్ప వసతి గృహంలో పనులు చేయడానికి మాకు ఏ విధమైన అధికారమూ లేదు. ఆదివారం పాఠశాలలో పిచ్చి మొక్కలను కొంత మంది ఉపాధి వేతనదారులతో తొలగించారు. వారికి మా కార్యాలయం నుంచి ఏ విధమైన వేతనమూ ఇవ్వలేం. ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ ప్రత్యేక శ్రద్ధతో ఒక గంట మాత్రమే పనిచేయడం వాస్తవం. పూర్తిస్థాయిలో పని చేసినట్లు ఎంపిడిఒ ఉన్నతాధికారులకు పంపిన నివేదికకు మాకు సంబంధం లేదు.

- ఆదిలక్ష్మి, ఎపిఒ, వేపాడ

చంద్రబాబుపై దాడికి టిడిపి నిరసన

ప్రజాశక్తి- నెల్లిమర్ల, విజయనగరం, చీపురుపల్లి

చిత్తూరు జిల్లా పుంగనూరులో శుక్రవారం చంద్రబాబు నాయుడు పై జరిగిన దాడికి నిరసిస్తూ టిడిపి నాయకులు నెల్లిమర్లలోని రామతీర్థం కూడలి, చీపురుపల్లి, విజయనగరం కేంద్రాల్లో నిరసన తెలిపారు. నెల్లిమర్ల కార్యక్రమంలో డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్ర శేఖర్ రావు, కర్రోతు సత్య నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, మహంతి శంకర రావు, విక్రం జగన్నాధం, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, లెంక అప్పల నాయుడు, బైరెడ్డి లీలా వతి, చందక చిన్నం నాయుడు,కాళ్ళ రాజ శేఖర్, పొడుగు కృష్ణ వేణి, విజయనగరంలో టిడిపి ఐవిపి రాజు, బొద్దల నరసింగరావు, గంటా పోలినాయుడు, రాజేష్‌బాబు, కర్రోతు నరసింగరావు, కంది మురళీ, చీపురపల్లిలో జరిగిన కార్యక్రమంలో కిమిడి నాగార్జున రౌతు కామునాయుడు, పైల బలరాం తదితరులు పాల్గొన్నారు.


నెల్లిమర్ల: మోకాళ్లపై నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

కాగా ఈ దాడిని బొబ్బిలి నియోజకవర్గం ఇంఛార్జి బేబినాయన విలేకర్ల సమావేశంలో ఖండించారు.చంద్రబాబుకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఇటువంటి దాడులు చేస్తున్నారని చెప్పారు. గతంలో కూడా ఇటువంటి దాడులు చేశారని వీటికి బెదిరిపోయే పరిస్థితి లేదన్నారు.

ఓటు ద్వారానే మార్పు

ప్రజాశక్తి - జామి

ప్రజాస్వామ్య వ్యవస్థ పేరుతో భారత దేశంలో నడుస్తున్న ప్రభుత్వాల్లో పౌరులుగా యువతికి రాజ్యాంగ హక్కులు అందాలంటే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని, ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓట్ ఇండియా సేవ్ డెమోక్రసి రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. స్థానిక బాలాజీ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన విద్యార్థుల చైతన్య సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ముందుగా విద్యార్థులతో ఓటు విలువ, కచ్చితంగా నమోదు, తదితర అంశాలపై కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాజకీయాల పట్ల ఆసక్తి చూపి, రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలు అంచనా వెయ్యాల్సిన అవసరం ఉందని అన్నారు. విశ్రాంత బ్యాంక్ ఉన్నతాధికారి పిడకల ప్రభాకరరావు మాట్లాడుతూ యువతలో ఓట్లు పట్ల అవగాహన కల్పించేందుకు ఓట్ ఇండియా, సేవ్ డెమోక్రసీ సంస్థ తరపున ప్రతి డిగ్రీ కళాశాలకు వెళ్లి విద్యార్థులకి వాస్తవాలు తెలియచేస్తున్నామని అన్నారు. వయోజన విద్యా విశ్రాంత డెప్యూటీ డైరెక్టర్ జలంత్రి రామచంద్ర రాజు మాట్లాడుతూ ఓటు వజ్రాయుధమని, రాజకీయాల్లో మార్పు ఓటు తోనే సాధ్యమని అన్నారు. ఈ సమావేశంలో మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపీ, కళాశాల ప్రిన్సిపల్ శిరికి లక్ష్మణరావు, సూరిదేముడు మాస్టారు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం

ప్రజాశక్తి - కొత్తవలస

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరమని సిడిపిఒ ఉమాదేవి అన్నారు. శుక్రవారం కొత్తవలస-3 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఉమాదేవి, ఎసిడిపి ఓ. లక్ష్మీ భాయ్ పాల్గొని మాట్లాడారు. అప్పుడే పుట్టిన బిడ్డకు మొట్టమొదటి టీకా వేయించాలన్నారు. రెండు సంవత్సరాల వరకు బిడ్డకు తల్లి పాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వర్ణలత, ఏఎన్ఎం, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

జామి: తల్లిపాలు బిడ్డలకు ఆరోగ్యాన్ని అందించే అమృతమని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వ యాధికారి బి.రామకృష్ణ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పుర స్కరించుకొని శుక్రవారం భీమసింగిలో బాలింతలు, గర్భిణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. శిశువుకు తల్లి పాలివ్వడం వలన తల్లికి మానసిక తృప్తి లభిస్తుందన్నారు. మహిళలు కనీసం రెండు సంవత్సరాలు పాటు పిల్లలకు పాలివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం అనంతలక్ష్మి, బాలింతలు, గర్భిణులు, పాల్గొన్నారు.

రొంగలి వ్యాఖ్యలు అర్థరహితం

ప్రజాశక్తి - శృంగవరపుకోట

వైసిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి పవన్ పై చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని వైసిపి టికెట్ కోసం కుయుక్తులాడుతున్నారని నియోజకవర్గ జనసేన నాయకుడు ఒబ్బిన సత్యనారాయణ ఆరోపించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం గురువారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. పవన్ కళ్యాణ్ విమర్శించే స్థాయి రొంగలి జగన్నాథంకు లేదన్నారు. వైసిపి టిక్కెట్టు కోసమే జగన్నాథం ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. నియోజకవర్గంపై ఎటువంటి అవగాహన లేని జగన్నాథం కేవలం పబ్లిసిటీ కోసం ఇలాంటి చౌవకుబారు ఆరోపణలు చేశారని, మరలా ఇలాంటి ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన మండల అధ్యక్షుడు రామకోటి, నాయకులు గంధవరపు సతీష్, మెపాడ చిన్ని, రుద్ర నాయుడు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి- దత్తిరాజేరు

రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం స్థాపనే లక్ష్యంగా సిఎం జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజుల రామచంద్రపురం గ్రామంలో పర్యటించారు. రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో సరాబులు వీధి, రాజుల వీధిలో మురికి కాలువ సమస్యతోపాటు, రోడ్డు నిర్మాణం చేపట్టాలని, గ్రామంలో విద్యుత్‌లో వోల్టేజ్ ఉందని, కాలనీలో డ్రైనేజ్ సమస్య ఉందని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడతారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి గేదెల సింహాద్రి అప్పలనాయుడు, ఎఎంసి చైర్మన్ ముత్యాల నాయుడు, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తి రెడ్డి రమేష్, బిసి సెల్ అధ్యక్షులు మంత్రి అప్పల నాయుడు, జెసిఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్ర, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ గురుమూర్తి, సర్పంచ్ బేత అనురాధ, నాయకులు బేత రవి, పాల్గొన్నారు.

తెర్లాం: మండలంలోని విజయరాంపురంలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు పాల్గొని మాట్లాడారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఎంపిపి నర్సుపల్లి ఉమాలక్ష్మి, వైసిపి నాయకులు వేణుగోపాలనాయుడు, గర్భాపు రామా రావు, సత్యనారాయణ, సర్పంచ్ మధు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌కి పెండింగ్ పనులు పూర్తి

బొబ్బిలిరూరల్ : సెప్టెంబర్ నాటికి పెండింగ్ భవన నిర్మాణ పనులు పూర్తి చేస్తామని పంచాయతీ రాజ్ ఎస్ఇ బిఎస్ఆర్ గుప్తా అన్నారు. శుక్రవారం స్థానిక పిఆర్ డివిజన్ కార్యాలయంలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ జిల్లాలో 530 సచివాలయ భవనాలకు గాను 303 పూర్తి చేసి ప్రారంభం చేశామన్నారు. మరో 29 ప్రారంబానికి సిద్ధంగా వున్నాయని, 63 వివిధ దసల్లో ఇంకా 22 పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. 496 ఆర్‌బికెలకు గాను 286 ప్రారంభించామని, 191 ప్రారంబానికి సిద్ధంగా వున్నాయని 119 వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 435 వెల్‌నెస్ సెంటర్లకు గాను 181 పూర్తి కాగా 85 ప్రారంభం అయ్యాయని, 254 వివిధ దశ ల్లో ఉన్నాయని అన్నారు. ఒక్కో మండలానికి రూ.60 లక్షలతో ఇన్ ఫ్యాట్ రోడ్లు 12 మండలాలకు ప్రతిపాదనలు చేసామని చీపురుపల్లి నియోజకవర్గంలో నాలుగు మండలాలకు, బొబ్బిలి నియోజక వర్గం తెర్లాం, బాడంగి మండలాలకు మంజూరు అయ్యాయన్నారు. గడప గడపకు రూ. 11 కోట్లు మంజూరు అయ్యాయని రూ. 3 కోట్లు ఖర్చు చేసామని చెప్పారు.

In The Court of The Principal Junior Civil Judge Cum Judicial Magistrate of First Class at Bobbili
E.P.No. 87 / 2022
A.C.P.No. 97 / 2017

Vajrankura Chit Funds Pvt. Ltd., Bobbili Branch, Rep.by its Legal Officer, **Md. Gouse Mohiuddin** - Decree Holder

Vs

1. **Basavala Rama Krishna** and others - Judgement Debtors

Notice

To,
JDR-1. **Basavala Rama Krishna,** S/o **B.Venkata Rao,** Occ: Business, resident of D.No.125, V.T. Agraharam, Prasad Nagar, Vizianagaram Post, Mandal and District.

పై నెంబరున డిక్రీ హోల్డరు 1వ జె.డి.ఆర్. తాలూకు Vizianagaram District Consumer Redressal Forum లో C.C.No.9/2018 కేసులో ఉన్న అమౌంట్‌ను జప్తు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21, రూల్ 52 ఆఫ్ సి.పి.సి. ప్రకారం నోటీసు నిమిత్తం **తే21-08-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

G.Lakshmu Naidu
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, బొబ్బిలి.

INSOLVENCY PETITION FILED BY THE PETITIONERS UNDER SEC. 10 OF THE PROVINCIAL INSOLVENCY ACT
I.P.NO :- 10/2023

I.THE PETITIONERS ARE:

01. Smt.Vanka Seetha Ratnam, W/o. Gopala Rao, Hindu, aged 58 years, Kirana Business, resident of House No:1-19-500, B.C.Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
02. Sri Vanka Vinodh Kumar, S/o. Gopala Rao, Hindu, aged 35 years, Auto Driver, resident of House No: 1-19-500, B.C.Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.

The addresses of the petitioners for the purpose of service of all notices, process, etc., is as stated supra and care of their counsels Sri B.Ramashankar Rao, Advocate, Flat No:404, "A" Block, Sri Green Zewell Apartments, Tadepalli, 9440100799 Guntur District-522 501, Cell No:848037378, 9676126777, Enrollment No: AP/3079/2010

II. THE RESPONDENTS ARE:

01. Smt. Mindhe Radha Rani, W/o. Kanaka Rathnam, Hindu, aged 47 years, House wife, resident of House No.1-19-6B, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
02. Smt.Chalumuri Ramalaxmi, W/c.Appalanaidu, Hindu, aged 43 years, House wife, resident of House No.1-19-395, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District:
03. Smt. Sanapathi Kumari, W/o. Naidu, Hindu, aged 42 years, House wife, resident of House No. 1-19-397, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
04. Sri Ponna Ganesh, S/o. APPalanaidu, Hindu, aged 44 years, Business, resident of House No.1-19-499, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
05. Smt.Gabu Ravanamma, W/o. Suribabu, Hindu, aged 46 years, House wife, resident of House No.8-18, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
06. Smt.Battina Kusuma, W/o. Ramanayya, Hindu, aged 40 years, House wife, resident of House No. 1-19-517, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
07. Smt. Gandreti Devi, W/o. Gavarraju, Hindu, aged 43 years, House wife, resident of House No.1-19-375, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
08. Smt. Devarasetti Indhimathi, W/o. Ramarao, Hindu, aged 48 years, House wife, resident of House No.1-19-603, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
09. Smt.Thuthikala Mani, W/o. Ravi Sankar, Hindu, aged 44 years, House wife, resident of House No.1-19-393, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
10. Smt. Munagapati Rohini, W/o. Jagannadha Raju, Hindu, aged 43 years, House wife, resident of House No.1-19-387, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District,
11. Sri Sanapala Babu Rao, S/o. Ramulu, Hindu, aged 45 years, Business, resident of House No.1-19-499/2, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
12. Smt.Budi Ravanamma, W/o. Appalaswamy, Hindu, aged 47 years, House wife, resident of House No.1-19-854, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
13. Smt.Pathigulla Chinna, W/o. Suryanarayana, Hindu, aged 40 years, House wife, resident of House No.1-19-864, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
14. Smt.Rambayamma, W/o. Appalanaidu, Hindu, aged 47 wife, resident of House No.1-19-494, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
15. Sri Mukkala Naga Raju, S/o. Sanyasappadu, Hindu, aged 44 years, Business, resident of House No.1-19-314, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
16. Sri Savarala Adhitya, S/o. Venkata Rao, Hindu, aged 27 years, Business, resident of House No.1-19-522, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
17. Sri Mudhunuru Bangar Raju, S/o. Seetharama Raju, Hindu, aged 40 years, Business, resident of House No.1-19-370, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
18. Smt. Mudhunuru Ravanamma, W/o. Seetharama Raju, Hindu, aged 58 years, House wife, resident of House No.1-19-370, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
19. Smt.Gayatri Podilapu, W/o. Sridhar, Hindu, aged 43 years, House wife, resident of House No. 1-19-499, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
20. Sri Saripalli Hari, S/o. Suryanarayana, Hindu, aged 41 years, Business, resident of House No.1-19-520, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
21. Sri Vanka Anand, S/o. Ramanayya, Hindu, aged 44 years, Business, resident of House No.1-19-1-4. B.C. Colonv. V.T.Agraharam. Vizianagaram Town and district.
22. Sri Bheemapalli Sanyasi Rao, S/o. Kannayya, Hindu, aged 47 years, Business, resident of House No.1-19-491, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
23. Smt.Jammu Seethamma, W/o. Kannayya, Hindu, aged 47 years, House wife, resident of House No.1-19-579, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
24. Peketi Vijayalakshmi, W/o. Srinu, Hindu, aged 43 years, House wife, resident of House No. 1-19-578, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
25. Smt. Killampalli Satya, W/o. Sanyasi Rao, Hindu, aged 46 wife, resident of House No.1-19-495, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
26. Smt.Musina Lakshmi, W/o. Venkata Rao, Hindu, aged 48 years, House wife, resident of House No.1-19-96, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
27. Smt.Chikkala Seetha Laxmi, W/o. Ramesh, Hindu, aged 41 wife, resident of House No.1-19-98, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
28. Smt.Tila Kondamma, W/o. Suribabu, Hindu, aged 50 years, House wife, resident of House No.1-19-97, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
29. Sri P.B.Narasimha Raju, S/o. Narasimha Raju, Hindu, aged 52 years, Business, resident of House No.1-19-282, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
30. Smt.Sailu, W/o. Rayavarapu, Hindu, aged 43 years, House wife, resident of House No.1-19-620, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
31. Smt.Sidagam Lakshmi, W/o. Appanna, Hindu, aged 42 years, House wife,resident of House No.1-19-601, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
32. Smt.Cheliboina Gowri, W/o. Sanyasi Rao, Hindu, aged 47 years, House wife, resident of House No. 1-19-525, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
33. Sri Gullamajji Suresh, S/o.Appala Satyanarayana, Hindu, aged 43 years, Business, resident of House No.1-19-587, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
34. Sri Nidigattu Srinivasa Rao, S/o. Rama Rao, Hindu, aged 44 Business, resident of House No.1-19-317, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
35. Sri Kondeti Apparao, S/o. Satyam, Hindu, aged 48 years, Business, resident of House No. 1-19-391, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
36. Sri Rayapati Vamsi, S/o. Rama Raju, Hindu, aged 47 years, Business, resident of House No. 1-19-383, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
37. Smt.Patnala Manga, W/o. Chinna, Hindu, aged 43 years, House wife, resident of House No.1-19- Durga Park, Opposite to SPM School, B.C. Colony, VT.Agraharam, Vizianagaram Town and District.
38. Smt.Palisetti Sesikantham, W/o.Ganapathi Rao, Hindu, aged 47 years, House wife, resident of House No.1-19-500/1 Upstair, B.C.Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
39. Sri Tempalli Anjaneyulu, S/o Hindu, aged 46 years, Business, resident of House No.1-19-497/1, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
40. Sri Thallapudi Suresh, S/o. Si Ramutu Hindu, aged 44 years, Business, residing at Chelavuru Village, Vizianagaram Mandal and District.
41. Smt.Mahalakshmi, W/o. Venkata Rao, Hindu, aged 41 years, House wife,resi dentof House No.1-19-499/2, B.C. Colony, V.T.Agraharam, Vizianagaram Town and District.
42. Smt.Jada Lalitha, W/o.Srinu, Hindu, aged 43 years, House wife, residing at Gandhi Park, B.C.Colony, V.T.Agraharam, Vizianagaram.

I.P.No.10/2023 The addresses of the respondents for the purpose of service of all notices, process, etc., is as stated supra.
Date-12-9-2023 Time 10-30 AM.

A.P.Aswani Kumar
A.A.Raju, Advocates,
Vizianagaram
cell : 9676126777